


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం






## ప్రధానికి లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమానికి శ్రీవాసవి సేవా సమితి మద్దతు









భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

సామాన్యుడికి రైలు కోసం చేసే అన్ని పోరాటాలకు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. సూర్యాపేటకు రైలు కోసం రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన ప్రధాన మంత్రికి లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమానికి బుధవారం శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం ఆధ్వర్యంలో ఆ సంఘ సభ్యులు మద్దతు తెలిపి 1000 పోస్టు కార్డులను అందజేశారు. అనంతరంప్రధానికి పోస్ట్ కార్డులను పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైల్వే లైన్ కోసం ఎదురుచూస్తున్న సూర్యాపేట ప్రజల ఆకాంక్షను గౌరవించి, ఈ ప్రాంతానికి రైల్వే సౌకర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. సూర్యాపేటకు రైల్వే లైన్ సౌకర్యం కల్పించడం వల్ల దేశంలోని వివిధ ప్రాంతాలతో కనెక్టివిటీ పెరిగి ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. దీంతో అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో పేదలకు అత్యంత ఉపయోగకరమైన, అనుకూలమైన రైల్వే సౌకర్యం కోసం ఈ ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైల్వేకల నెరవేరడం లేదని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయిలో తెలిపేందుకే రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో ప్రధానమంత్రికి లక్ష పోస్టు కార్డుల ఉద్యమానికి మద్దతు తెలుపుతూ ఆ సంఘ కన్వీనర్ దేగల జనార్దన్ ను అభినందించారు. లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమం ద్వారా సూర్యాపేటకు రైలు సౌకర్యం ఆవశ్యకతను జాతీయస్థాయిలో వినిపించేందుకు దోహదపడుతుందని అన్నారు. సూర్యాపేటకు రైలు కోసం చేపట్టే ఉద్యమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించి, సూర్యాపేటకు రైలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సూర్యాపేటకురైలు కోసం చేసే పోరాటాలకు తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. కార్యక్రమంలో రైల్వే సాధన సమితి నిర్వాహకులు బిక్కు మల్ల ఉపేందర్ , రాచూరి ప్రతాప్, నల్లపాటి అప్పారావు, భద్రయ్య, మంజుల, అంజయ్య, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్ శ్రీ వాసవి సేవా సమితి ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్, రాచకొండ శ్రీనివాస్, మహంకాళి ప్రణీత్, కలకోటి నరసయ్య, సహాయ కార్యదర్శిలు కర్నాటి కృష్ణ, బచ్చు శ్రీనివాస్, తప్పి అనిల్, సోమా ధనుంజయ్, సభ్యులు పోలా లక్ష్మీనారాయణ, తాటి శెట్టి హనుమంతు, బెలిదే అంజయ్య, మహంకాళి సోమయ్య, మిట్టపల్లి రమేష్, చల్లా సత్యనారాయణ (కిరాణా) తప్పీ గాంధీ, గుడిపాటి రమేష్, గుండా వెంకన్న, ఇల్లందుల నవీన్, తల్లాడ కృష్ణమూర్తి, దేవరశెట్టి కృష్ణమూర్తి, మిరియాల వెంకటేశ్వర్లు, దేవరశెట్టి ఉమారాణి, మిట్టపల్లి శ్రీదేవి, కలకోటి అనిత, తెల్లాకుల శ్రీదేవి, గుడిపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భాష, యాస, సంస్కృతిని కాపాడుకోవాలి

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ హరిసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కాళోజి నారాయణరావు కి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా కాళోజి చిత్రపటానికి అదనపు కలెక్టర్ బి హరిసింగ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల జీవన విధానం, భాష, యాస, సంస్కృతి, సామాజిక చైతన్యాన్ని తన రచనల ద్వారా చాటి చెప్పిన మహనీయుడు కాళోజి అని అన్నారు. ప్రజా కవి, సామాజిక ఉద్యమకారుడిగా కాళోజి చేసిన సేవలు చిరస్మరణీయమని సామాన్య ప్రజల సమస్యలను తన సమస్యలుగా తన రచనల్లో ప్రతిబింబిస్తూ, ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం కాళోజి నిరంతరం పోరాడారని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, ప్రజల ఇబ్బందులపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకు రావడంలో కీలక పాత్ర పోషిం చారని అన్నారు. తెలంగాణ భాషకు, యాసకు ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం తీసుకురావడంలో కాళోజి నారాయణరావు సాహిత్యం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని తెలంగాణ మాండలికంలో ఉన్న మాధుర్యాన్ని, ప్రజల భావోద్వేగాలను తన రచనల ద్వారా అందరికీ పరిచయం చేశారని అన్నారు. తెలంగాణ భాష మన అస్తిత్వానికి ప్రతీక తెలంగాణ భాష, యాస కేవలం మాట్లాడే విధానం మాత్రమే కాదని, అది తెలంగాణ ప్రజల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ భాషలోని ప్రత్యేకతను, మాధుర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రస్తుత ఆధునిక కాలంలో ఇతర భాషల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మన మాతృభాష, తెలంగాణ యాస, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత కాళోజి సాహిత్యాన్ని చదివి, ఆయన ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ప్రేమ్ రాజ్, బీసీ సంక్షేమ అధికారి విశాల్ ధారా, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీడబ్ల్యూఓ నరసింహారావు, డీటీఓ రవి కుమార్, డీఎస్ఓ మోహన్ బాబు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

తెలంగాణ అసెంబ్లీలో ప్రజా సమస్యలను చర్చించకుండా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అడ్డాగా మార్చడం సిగ్గుచేటని పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీఎంబర్స్మెంట్ ను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంఛార్జీ మేకల సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బుధవారం జనసేన పార్టీ జిల్లా నాయకులు ఏ,వి రావు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మేకల సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేదలకు ఇబ్బందికరంగా పరిణమించిన 22 ఏ భూముల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ కోతతో రైతులు అల్లాడుతున్నారని సాగు, త్రాగునీరు లేక గ్రామాల్లో చెరువులు నింపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వెంటనే సాగర్, గోదావరి జలాలతో గ్రామాలు, పట్టణాల్లో చెరువులు నింపాలని వారు కోరారు. వెయ్యి రోజుల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీ లు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి సభా గౌరవ మర్యాదలను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అందె శ్రీనివాస్, జిలాని, శివ సాయి, భూక్యా సైదులు, శంకర్ నాయక్, మొలుగూరి సైదులు, వెంకట్, రాయల సతీష్, వెంకన్న, పసుపులేటి రామారావు, కాసర్ల వినయ్, షేక్ నజీర్ పాషా, లింగా నాయక్, మారోజు తిరుమల చారి, దండు మధు, వేముల విజయ్, సాయి స్వరూప్, పేరెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## బుల్లెట్ రైలు మార్గం మార్చిందెవరో తేల్చాలి



భానుపురి/ సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే సాధారణ రైల్వే లైన్ సాధన కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమానికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సూర్యాపేట రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లక్ష పోస్ట్‌కార్డులు పంపేందుకు చేపట్టిన "లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమం" శిబిరాన్ని బీజేపీ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. సూర్యాపేటకు సాధారణ రైలు తప్పనిసరిగా రావాలని, అవకాశం ఉంటే మెట్రో రైలు సౌకర్యాన్ని కూడా కల్పించేందుకు ప్రయత్నించాలని వారు కోరారు. ఈ సందర్భంగా "బీజేపీ టీచర్స్ సెల్" రాష్ట్ర కో-కన్వీనర్ తీకుళ్ల సాయిరెడ్డి మాట్లాడుతూ, జిల్లా కేంద్రంగా ఉన్న సూర్యాపేటకు రైల్వే సౌకర్యం లేకపోవడం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. రైలు అనేది విలాసవంతమైన ప్రయాణ సాధనం కాకుండా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా రవాణా వ్యవస్థగా ఉండాలని పేర్కొన్నారు. విద్యా ర్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, కార్మికులు, వృద్ధులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సాధారణ రైల్వే లైన్ సూర్యాపేటకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సూర్యాపేటకు సాధారణ రైలుతో పాటు అవకాశాలు, సాధ్యాసాధ్యాలను పరిశీలించి మెట్రో రైలు సౌకర్యాన్ని కూడా కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాద్‌తో సూర్యాపేటకు వేగవంతమైన ప్రజా రవాణా అనుసంధానం ఏర్పడితే జిల్లా అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. అదే సమయంలో గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుల్లెట్ రైలు మార్గంలో సూర్యాపేటకు అవకాశం ఉండగా, అనంతరం ఆ మార్గంలో మార్పులు ఎందుకు జరిగాయనే అంశంపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందని సాయిరెడ్డి అన్నారు. "కేంద్రం ఇచ్చిన బుల్లెట్ రైలు మార్గం మారిందని చెబుతున్నారు. అసలు ఆ మార్పు ఎవరి వల్ల జరిగింది? ఎవరి నిర్ణయంతో సూర్యాపేటకు అవకాశం లేకుండా పోయింది? దీనిపై వాస్తవాలు ప్రజలకు తెలియాలి" అని ఆయన పేర్కొన్నారు. బుల్లెట్ రైలు మార్గం మార్పునకు బాధ్యులెవరో ఇప్పటికీ స్పష్టంగా తేలలేదని, ఈ విషయంలో రైల్వే ఉద్యమకారులు కూడా పూర్తి వివరాలను వెలికితీసేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఎవరి వల్ల సూర్యాపేట ప్రయోజనాలు దెబ్బతిన్నాయో ప్రజలకు తెలియాల్సిన హక్కు ఉందన్నారు. అయితే బుల్లెట్ రైలుపై చర్చతో సంబంధం లేకుండా సామాన్య ప్రజలకు ఉపయోగపడే సాధారణ రైల్వే లైన్ సాధించడమే ప్రస్తుతం అత్యంత ముఖ్యమైన అంశంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ కురువృద్ధుడు, ప్రముఖ జాతీయవాది కుంట్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన రైల్వే లైన్ సాకారం కావాలని కోరారు. సూర్యాపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ రైల్వే అనుసంధానం లేకపోవడం ప్రధాన లోటుగా మిగిలిపోయిందన్నారు. రైల్వే కోసం ప్రజలు చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు .బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి పాండురంగాచారి మాట్లాడుతూ సూర్యా పేటకు రైల్వే లైన్ రావాలన్న డిమాండ్ న్యాయమైనదని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం రైల్వే సాధన సమితి చేపడుతున్న ఉద్యమాలకు బీజేపీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా సూర్యాపేట అభివృద్ధికి ఉపయోగపడే ప్రతి ప్రజా ఉద్యమానికి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాత్రి పూట చూస్తే వందలాది ప్రయివేట్ బస్ లు సూర్యాపేట మీదుగా వెళ్తున్నాయని, రైలు వస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, అందుకు సూర్యాపేటకు రైలు మార్గం అవసరం అన్నారు. బీజేపీ వన్ టౌన్ అధ్యక్షులు కందుల రమేష్ మాట్లాడుతూ సూర్యాపేటకు రైల్వే లైన్ వస్తే ప్రయాణ సౌకర్యం పెరగడమే కాకుండా వ్యాపార, వాణిజ్య, విద్య, ఉపాధి రంగాల్లో కూడా అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాలతో రైల్వే అనుసంధానం ఏర్పడటం వల్ల సూర్యాపేట జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని, ఈ సమస్యను మా జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకవెల్లి రైలు సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రధానమంత్రి దృష్టికి సూర్యాపేట ప్రజల రైల్వే ఆకాంక్షను తీసుకెళ్లేందుకు రైల్వే సాధన సమితి చేపట్టిన లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఒక్కో పోస్ట్‌కార్డు సూర్యాపేట ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపంగా ఢిల్లీకి చేరాలని పేర్కొన్నారు. "సూర్యాపేటకు రైలు కావాలి---సామాన్యుడికి అందుబాటులో ఉండే రైలు కావాలి" అనే డిమాండ్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గజ్జెల వెంకటరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, మిర్యాల రామ్మూర్తి, గుడిపాటి నాగేశ్వర్ రావు, బెలిదె అంజయ్య, రవి వర్మారెడ్డి, యామా దయాకర్, కోడి లింగయ్య, తన్నీరు వాసు, జెల్లి గణేష్, పిట్టల వెంకన్న, మామిడి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి రక్షణ సేవలు అందించవచ్చు

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



పోలీస్ సిబ్బంది నిరంతరం విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి విలువైన సేవలు, పూర్తి రక్షణ కల్పించవచ్చని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా బుదవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హెల్తీపై హాస్పిటల్ సూర్యాపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారి సంయుక్త సహకారంతో పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు గుండె, ఇతర ఆరోగ్య సమస్యలపై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఇతర ఉన్నతాధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సిబ్బంది ఎంతో పని ఒత్తిడితో, నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపలేకపోతున్నారని అన్నారు. అందుకే పోలీస్ శాఖ వారి సంక్షేమానికి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిత్యం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. పోలీస్ సిబ్బంది అంతా ఒకే కుటుంబమని, ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు, పోలీస్ శాఖలోని హోంగార్డుల నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబం లాంటివారని, సిబ్బంది యోగక్షేమాలు, ఆరోగ్యంపై శాఖ నిరంతరం శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. సమాజ రక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంతో ఆనందంగా గడపడంతో పాటు విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలరని గుర్తుచేశారు. పోలీసుల సంక్షేమాన్ని గుర్తించి ముందుకొచ్చి ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు, సలహాలు అందించిన ఆర్వీ హాస్పిటల్, హెల్తీపై హాస్పటల్ వైద్య బృందానికి, సూర్యాపేట కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు సిబ్బందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 580 మంది సిబ్బంది, వారి కుటుంబ సభ్యు లు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు చేయించుకున్నారు. మీడియా ప్రతినిధులు సైతం ఈ వైద్య శిభిరం నందు పరీక్షలు చేయిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డీఎస్పీ లు ప్రసన్న కుమార్, నరసింహ చారి, హెల్తీ పై హాస్పటల్ డాక్టర్ చలపతి రావు, ఆర్వీ హాస్పటల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ కుమార్, గైనకాలజీ డాక్టర్ ప్రియాంక, ఆర్థోపెడిక డాక్టర్ భరత్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సత్యం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ వెల్ఫర్ ఆర్ఎస్ఐ సాయిరాం, ఆర్ఎస్ఐ లు సురేష్, అన్వర్, అఖిల్, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సెక్రెటరీ కిరణ్, పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్య బృందం, భవాని నర్సింగ్ హోం విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను వేగవంతం చేయాలి



భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలో పెండింగ్ ఉన్న భూసేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్ నందు జిల్లాలోని భూ సేకరణ పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఎండోన్మెంట్, పంచాయతీరాజ్ వివిధ శాఖల పనుల పురోగతి పై సమీక్ష నిర్వహిస్తూ, ఇట్టి పనుల పై ఉత్తర్వుల ప్రకారం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, ఈఈ ఆర్ అండ్ బి సీతారామయ్య, ఎడి ఎండోన్మెంట్ నల్గొండ, ఈ ఈ పంచాయతీరాజ్, ఈ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, సంబంధిత తాసిల్దార్లు అధికారులు పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు




భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సామాజిక చైతన్యం కోసం తన కలంతో నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు జిల్లా ఎస్పీ నరసింహ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..."కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి. తన సాహిత్యం, రచనలు, ఆలోచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ లు ప్రసన్న కుమార్, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఐ లు సాయిరాం, అఖిల్, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సిబ్బంది ఉన్నారు.

# లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

12 తేది శనివారం రోజు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ కోరారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిభందనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ ఇలా రాజిపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ చేసుకోవచ్చు అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని ఎస్పి అన్నారు.



# “తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం

భానుపురి/సూర్యాపేట టౌన్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం త్యాగాలను, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడంతో పాటు ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మా బిక్షం భవనంలో పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటం చరిత్రలో చెరగని ముద్ర వేసిందని వారు పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 11వ తేదీన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని (ధర్మ బిక్షం చౌక్) తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ ధర్మ బిక్షం విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నేటి సమాజంలో కూడా రైతులు, కార్మికులు, పేదలు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తిప్పికొట్టి, వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగే ప్రారంభ కార్యక్రమానికి రైతులు, కార్మికులు, కూలీలు, మహిళలు, యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయ వాదులు పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. బొమ్మ గాని శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, రేగటి లింగయ్య, దీకొండ శ్రీనివాస్ , పెంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతో వినాయక చవితి వేడుకలు నిర్వహించుసుకోవాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ వినాయక చవితిని పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలు కృత్రిమ రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన గణనాధులను పూజించి పర్యావరణ హితనికి మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ డా. పురుషోత్తం రెడ్డి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రూ.10 వేల విలువైన విద్యా సామగ్రి పంపిణీ

భానుపురి /చందుపట్ల



అక్షర ఫౌండేషన్ -- సూర్యాపేట ఆధ్వర్యంలో యాస వెంకటరెడ్డి జ్ఞాపకార్థం, యాస శృతి రామ్‌కుమార్ రెడ్డి సౌజన్యంతో చందుపట్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రూ. 10,000 విలువైన విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు, నోట్ బుక్స్, ప్యాడ్స్, స్టడీ అవర్ మ్యాట్స్ తదితర అవసరమైన సామగ్రిని అందజేశారు. గ్రామ సర్పంచ్ పాల్వాయి కర్నాకర్ ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాల్వాయి కరుణాకర్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువులో అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు. అక్షర ఫౌండేషన్ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. అక్షర ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, యాస వెంకటరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఈ సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి ఖాజా మైనుద్దీన్, అక్షర ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు యాస శృతి, బాణాల విజయేందర్ రెడ్డి, వాసిరెడ్డి శ్రీధర్ రెడ్డి, దేవరకొండ సాయి కుమార్, బాణాల నారాయణరెడ్డి, జటంగి వెంకన్న, జటంగి ముత్తయ్య, గ్రామ వార్డ్ నెంబర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కళాకారుల కుటుంబాలకు అండగా నిలుస్తాం

భానుపురి/సూర్యాపేట టౌన్



ఏపూరి వాస్తవ్యుడు, ఆర్టిస్ట్ అర్జున్ ఆర్ట్స్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడిగుంట్ల గోవర్ధన్ గౌడ్ మానవతా దృక్పథంతో స్పందించారు. సీనియర్ ఆర్టిస్టులు, అసోసియేషన్ సభ్యుల సహకారంతో అర్జున్‌కు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుడిగుంట్ల గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కళాకారుల కుటుంబాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం తమ బాధ్యత అన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కళాకారులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఆపదలో ఉన్న కళాకారులు, వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్టిస్ట్ అసోసియేషన్ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు ఆర్ట్స్ సినియర్ ఆర్టిస్టులు, అసోసియేషన్ సభ్యులు శ్రీను, తరుణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.